క్లుప్తంగా

పేద కుటుంబానికి సాయం



సాయం అందిస్తున్న యూత్ సభ్యులు

కడెం: మండలంలోని ఉడుంపూర్ గ్రామానికి చెందిన గడ్డం శంకరవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. గ్రామానికి చెందిన నవయువశక్తి యూత్ సభ్యులు, గ్రామస్తులు కలిసి రూ.11,150 పోగు చేశారు. శుక్రవారం సదరు నగదును మృతురాలి భర్త స్వామి, కూతురుకు యూత్ సభ్యులు అప్పగించారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే

కుభీర్: ప్రజాపాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు స్వీకరించగా.. శుక్రవారం మండలంలోని హల్దా, పార్డి(బి) గ్రామాల్లో సర్వే నిర్వహించారు. ఎంపీడీవో నవనీత్‌కుమార్, ఎంపీవో మోహన్‌సింగ్ పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. కార్యదర్శి ప్రమీల తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. సిబ్బంది దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్నారు. శుక్రవారం గోసంపల్లెలో సర్వేను ఎంపీవో రత్నాకర్ పరిశీలించారు.

ఎస్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన కలెక్టర్



డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నిర్మల్‌రూరల్: స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను శుక్రవారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఇందులో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూమన్నయాదవ్, లక్ష్మణ్, శ్రీనివాస్, ఇర్ఫాన్ షేక్, చుక్కారావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, ఖలీద్ భాషా, లక్ష్మీనారాయణ, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన టీఎన్జీవో ప్రతినిధులు



ఎస్పీ జానకీషర్మిలకు మొక్క ఇస్తున్న నేతలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఎస్పీ జానకీ షర్మిలను శుక్రవారం టీఎన్జీవో ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్క అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, అశోక్‌కుమార్, అజయ్, రమణ, చందుగౌడ్ తదితరులు ఉన్నారు.

కొండగట్టుకు దీక్షాపరులు



కాలినడకన బయలుదేరిన స్వాములు

మామడ: మండలంలోని పొన్కల్ నుంచి హనుమాన్ దీక్షాపరులు శుక్రవారం కొండగట్టుకు కాలినడకన బయలుదేరి వెళ్లారు. 41 రోజులపాటు దీక్ష పూర్తి చేసిన స్వాములు విరమణ కోసం 70 మంది కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అంతకుముందు అన్నదానం చేశారు.

సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నరేంద్రబాబు

లోకేశ్వరం: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీఆర్టీయూ తరపున కృషి చేస్తామని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తోట నరేంద్రబాబు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మండల అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి జెడ్ల రాజేందర్, నారాయణ్, బర్ల చిన్నయ్య, అశోక్‌రెడ్డి, సుధార్‌సింగ్, మురళీధర్ ఉన్నారు.

మామడ మండలంలో..

మామడ: మండలంలోని పొన్కల్, కొరిటికల్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల్లో పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృష్ణకిశోర్, రాజన్న, నాయకులు అరవింద్‌కుమార్, వేంకటేశ్వర్లు, పూర్ణచందర్, మారెన్న, సత్తన్న, సాయన్న ఉన్నారు.

మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



ఖానాపూర్ బాలుర ఆశ్రమ పాఠశాలలో..



కుంటాల ఆదర్శ పాఠశాలలో..



నిర్మల్ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో..



దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బాలికలకు విద్య అందించేందుకు పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలు, కళాశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. పలువురు మాట్లాడుతూ కులవ్యవస్థ నిర్మూలన, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పూలే పోరాడారని గుర్తు చేశారు. సమాజహితమే తన అభిమతంగా ముందుకు సాగిన సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. పలుచోట్ల నాయకులు విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



కడెం: ధర్మాజీపేట ప్రాథమిక పాఠశాలలో నోట్‌బుక్‌లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తానూరు : ఎల్వి జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



ముధోల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



భైంసాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



సారంగాపూర్ : జామ్ గురుకులంలో..



మామడ: పొన్కల్‌లో..



లోకేశ్వరం: రాజూరలో ప్రాథమిక పాఠశాలలో సన్మానం పొందిన ఉపాధ్యాయులు



లక్ష్మణచాంద జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



భైంసారూరల్: మహాగాం ప్రాథమిక పాఠశాలలో..



సోన్: సిద్ధులకుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

నేడు చెక్కులు పంపిణీ

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తారని తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10:30 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి లబ్ధిదారులు హాజరవాలని కోరారు.

వైద్యపరీక్షలు

కుభీర్: మండలకేంద్రంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాల విద్యార్థులకు గురువారం భైంసాలోని గురుకృష ఒకేషనల్ కళాశాల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్యశాస్త్ర పితామహుడు ధన్వంతరి జయంతి నిర్వహించారు. విద్యార్థులకు యోగా సాధన, రోడ్డు భద్రత నిబంధనలు వివరించారు. గురుకృప కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, ప్రధానోపాధ్యాయులు హన్మాండ్లు ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

సభ్యత్వ నమోదు

భైంసాటౌన్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రమోద్‌రెడ్డి, అశోక్, ఖాలిద్, మనోజ్, తదితరులున్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కుంటాల: మండలంలోని లింబా(కె) గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు వినాయక్‌రెడ్డి, మల్లారెడ్డి పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. హెచ్‌ఎం అంబకంటి సతీశ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కుంటాల: మండలంలోని కల్లూరులో శుక్రవారం ఏడీసీసీ బ్యాంక్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేశ్, మేనేజర్ సాజిద్ హైమద్, డైరెక్టర్ పసుల లక్ష్మి, సీఈవో నాగభూషణం, రైతులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ నైలునాయక్

కుంటాల: జల్సాల కోసం కొందరు ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని.. వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని భైంసారూరల్ సీఐ నైలు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అంబకంటి గ్రామంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ధ్రువపత్రాలు సరిగా లేని సుమారు 95 బైక్‌లు, రెండు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. సదరు వాహనాలపై విధించిన జరిమానాలను మీసేవ ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడారు. వాహనదారులు అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని కోరారు. మైనర్లకు వాహనాలిస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మీ పిల్లలు మాదకద్రవ్యాల కేసులో పట్టుబడ్డారని ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) ఫోన్ కాల్స్ వస్తే చాకచక్యంగా సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. అపరిచితులకు ఓటీపీలు చెప్పవద్దని, డిజిటల్ అరెస్టులపై అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు సీహెచ్.భాస్కరాచారి, రవీందర్, ఏఎస్సై జీవన్‌రావు, మాజీ సర్పంచ్ ముజ్జి ప్రదీప్‌కుమార్, శేఖర్‌రావు, రమేశ్, గైని సాయినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

కుంటాల: మండలంలోని కల్లూరు జాతీయ రహదారిపై శుక్రవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఏఎస్సై జీవన్‌రావు మాట్లాడుతూ వాహనదారులు విధిగా అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. పలువురు సిబ్బంది ఉన్నారు.

ఆంగ్లభాష పరిజ్ఞానం పెంచుకోవాలి



బుక్‌లెట్ విడుదల చేస్తున్న ఎంఈఓ పరమేశ్వర్, ఉపాధ్యాయులు

సోన్: విద్యార్థులు ఆంగ్లభాష పరిజ్ఞానం పెంచుకోవాలని ఎంఈవో తొడిశెట్టి పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎల్టా) మండలశాఖ ఆధ్వర్యంలో సోన్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల ఉపన్యాస పోటీలను ఎంఈఓ ప్రారంభించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను చైత్ర (కడ్తాల్), సయ్యద్ ఐమన్, పూజిత (పాక్‌పట్ల) గెలుచుకున్నారు. ఒలింపియాడ్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వశీకర్బాక్ (పాక్‌పట్ల), సయ్యద్ మదీహా, ధనిష్,(కడ్తాల్), విజ్ఞానేశ్వరి (సోన్) గెలుచుకున్నారు. ఈసందర్భంగా ఆంగ్లభాషపై ఉపాధ్యాయులు రూపొందించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఆంగ్ల ఉపాధ్యాయులు చంద్రశేఖరరావు, లింగారెడ్డి, శైలజ, మాధవి, ఉపాధ్యాయులు నాగయ్య పాల్గొన్నారు.

ధాన్యం గోదాముల్లో తనిఖీలు

సాక్షి ఎఫెక్ట్..



తనిఖీ చేస్తున్న తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, సివిల్ సప్లయ్ డీటీలు

భైంసాటౌన్: పట్టణంలోని పలు గోదాముల నుంచి ధాన్యం తరలిపోతున్న విషయమై గత నెల 31న సాక్షిలో ×వారు మారరు.. అధికారులు చూడరు×శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈమేరకు ఆర్డీవో సీహెచ్ కోమల్‌రెడ్డి నేతృత్వంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం భోకర్ రోడ్డులో గల ధాన్యం గోదాముల్లో సివిల్ సప్లయ్ అధికారులు తనిఖీలు జరిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సదరు రైస్‌మిల్లుల్లో ధాన్యం నిల్వలు తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. 2022–23 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కేటాయించిన ధాన్యం, ప్రస్తుతం నిల్వలో తేడా ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. మరింత స్పష్టత రావాల్సి ఉందని త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు పేర్కొన్నారు. తనిఖీల్లో సివిల్ సప్లయ్ డీటీలు ప్రకాశ్, రంజిత్, రామ, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

చార్టెడ్ అకౌంటెంట్‌గా నిర్మల్ యువతి



కుటుంబసభ్యులతో సుప్రీతి

నిర్మల్‌ఖిల్లా: ఓ లక్ష్యం నిర్దేశించుకుని పట్టుదల, ప్రణాళికతో శ్రమిస్తే విజయం సాధించవచ్చని నిరూపించింది నిర్మల్ యువతి. జిల్లా కేంద్రానికి చెందిన కొటిక సంజయ్–రాజశ్రీ దంపతుల కూతురు సుప్రీతి.. తాజాగా ఐసీఏఐ వెల్లడించిన చార్టెడ్ అకౌంటెంట్(సీఏ) ఫైనల్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించింది. సుప్రీతి పదో తరగతి వరకు జిల్లా కేంద్రంలోని రవి హైస్కూల్‌లో, ఇంటర్మీడియట్ హైదరాబాదులో అభ్యసించింది. అనంతరం సీఏ కావాలనే లక్ష్యంతో ముందుకు సాగింది. సీపీటీ, ఐపీసీసీ గ్రూప్‌లో ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగింది. అనంతరం కఠినమైన ఫైనల్ పరీక్షలకు రోజులకు 12 గంటలకు పైగా చదివి ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొంది. ఈమె తండ్రి సంజయ్ జిల్లా కేంద్రంలోని ఫ్యామిలీ కోర్టులో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు, సోదరుడు అందించిన ప్రోత్సాహంతో సీఏగా ఎంపికైనట్లు సుప్రీతి చెప్పుకొచ్చింది.

పరీక్షల వేళ ధ్యానం చేయాలి



సారంగపూర్‌లో మాట్లాడుతున్న శిక్షకులు

లోకేశ్వరం: వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ప్రతిరోజు యోగా సాధనతోపాటు 15నిమిషాలు ధ్యానం చేసి మానసిక స్థైర్యం పెంచుకోవాలని హార్ట్‌ఫుల్ మెడిటేషన్ శిక్షకులు హరీశ్ అన్నారు. శుక్రవారం లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ధ్యానంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ధ్యానంతో భావోద్వేగాల నియంత్రణతోపాటు ఆరోగ్యం, తల్లిదండ్రులపై గౌరవం పెరుగుతుందన్నారు. శిక్షకులు శ్రీకాంత్, హుస్సేన్, ప్రిన్సిపాల్ గౌతమ్, అధ్యాపకులు ఉన్నారు.

దిలావర్‌పూర్: విద్యార్థులు ఒత్తిడిని జయించేందుకు ధ్యానం అలవాటు చేసుకోవాలని డాక్టర్ షరీఫ్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రామకృష్ణమఠం హైదరాబాద్ ఆధ్వర్యంలో పరీక్షల వేళ ఆత్మస్థైర్యం కోల్పోకుండా పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రిన్సిపాల్ సుదర్శన్, శ్రీకాంత్, కృష్ణ, అనసూయ, అధ్యాపకులు పాల్గొన్నారు.

సారంగాపూర్: వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించాలని హార్ట్‌ఫుల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ శ్రీకాంత్, షరీఫ్ అన్నారు. సారంగపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగాతో మానసిక ప్రశాంతత పొందే విధానం, పరీక్షలకు సన్నద్ధమయ్యే తీరుపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంస



ప్రశంసాపత్రాలు అందిస్తున్న సభ్యులు

ఖానాపూర్: దశాబ్దాలుగా అన్ని వర్గాల ప్రజలకు ఖానాపూర్ నాయకులు సామాజిక సేవలు అందించడం అభినందనీయమని నార్వాడే గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నైతం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతిభవనం ఆవరణలో నార్వాడే గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన నాయకులు నంది రామయ్య, అంకుశ్‌రావు, జక్కుల రాజన్నలకు ఎక్సెలెంట్ సోషల్ వర్క్–2024 ఉత్తమ ప్రశంసాపత్రాలు అందజేశారు. భవిష్యత్‌లోనూ సామాజిక సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేశ్, మండలాధ్యక్షుడు ములంకల మురళి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ గ్రామానికి చెందిన పెద్ద భీమన్న ఇటీవల సోలార్ కరెంట్ షాక్‌తో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ పరామర్శించారు. ఈసందర్భంగా మృతికి కారణాలను మృతుడి అల్లుడు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దయానంద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుప్పాల శంకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానావత్ గోవింద్, నాయకులు వేల్పుల రమేశ్ తదితరులు ఉన్నారు.

నోట్‌బుక్‌లు, పెన్నులు తీసుకురావాలి

● ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఎమ్మెల్యేకు బుక్‌లు, పెన్నులు అందిస్తున్న నేతలు

కడెం: అభిమానంతో నూతన సంవత్సరం శుభాకాంక్షలు చెప్పేందుకు తన వద్దకు వచ్చేవారు బొకేలు, శాలువాలు కాకుండా.. విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్‌లు, పెన్నులు తీసుకురావాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్‌లో తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కడెం మండలంలోని కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈసందర్భంగా నోట్‌బుక్‌లు, పెన్నులు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

‘కులవృత్తులను ప్రోత్సహిస్తున్న కేంద్రం’

భైంసాటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తోందని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ఎస్ కాటన్‌లో కుమ్మరి జాగృతి వెల్ఫేర్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఇటీవల కుమ్మరులకు పరికరాలు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి అనిల్, ముధోల్, నిర్మల్ నియోజకవర్గ అధ్యక్షుడు లింగన్న, రఘు, నాయకులు శ్రీనివాస్, సతీష్, సాయన్న, రాజలింగం, పోతన్న, రాజు తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

బాసర: మండలంలోని కిర్గుల్(బి) జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని హెచ్‌ఎం నర్సారెడ్డి, ఉపాధ్యాయులు.. భైంసాలోని తన నివాసంలో ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు వినతిపత్రం అందించారు. పాఠశాలలో ఫ్లోరింగ్, గ్రావెల్‌కు నిధులు మంజూరు చేయాలని కోరారు. సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

బాసర: మండలకేంద్రానికి చెందిన కురుమే నాగన్న, సూకం రమణరావు, భీమ్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను భైంసాలోని తన నివాసంలో అందజేశారు. మాజీ సర్పంచ్ సతీశ్‌రావ్, కొండూరి ప్రతాప్‌రావు, బిద్దూర్ రమేశ్, మల్లన్న, కిష్టాగౌడ్, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన నాయకులు



కేటీఆర్‌కు కొయ్యబొమ్మ అందిస్తున్న నాయకులు

నిర్మల్‌టౌన్: హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను శుక్రవారం నిర్మల్ నియోజకవర్గంలోని నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నిర్మల్ కొయ్యబొమ్మలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజవర్గంలోని పలు అంశాలపై చర్చించారు. ఇందులో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుభాశ్‌రావు, సోన్ మాజీ జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి, చిన్నారెడ్డి ఉన్నారు.

ఇంటిపన్నులు వసూలు చేయాలి



మాట్లాడుతున్న భైంసా డీఎల్‌పీవో సుదర్శన్

లోకేశ్వరం: గ్రామాల్లో ఇంటి పన్నులను సకాలంలో వసూలు చేయాలని భైంసా డీఎల్‌పీవో సుదర్శన్ అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేయలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమేశ్, ఈసీ అనిల్ ఉన్నారు.